ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
సోమవారం 18 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm

# లక్ష్మీగూడలో బాంబు పేలుడు

## చెత్త తొలగిస్తుండగా ఘటన

### ఆలయ పూజారికి తీవ్రగాయాలు



రంగారెడ్డి : మైలార్ దేవ్ పల్లి పరిధిలోని లక్ష్మీ గూడలో బాంబు పేలుడు కలకలం రేపింది. ప్రజాప్రతి యాదేమాత మందిరం ప్రాంగణంలో చెత్త తొలగిస్తుండా ఒక్కసారిగా బాంబు పేలింది. ఈ పేలుడులో ఆలయ పూజారి సుగు నారామ్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుట్టహుట్టిన క్షతగాత్రుని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్ టీంతో ఘటనా స్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# లిక్కర్ పాటలు పాడను



### ఎందుకంటే గుజరాత్ డ్రై స్టేట్ కదా

### అహ్మదాబాద్ షో సందర్భంగా సింగర్ పంజాబీ దిల్జిజ్ దోశాంజ్ సెటైర్లు

### హైదరాబాద్ అనుభవాన్ని మర్చిపోలేకున్నా

### 15న షో సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నోటీసులు

### డ్రగ్స్, లిక్కర్ పై పాటలు ప్రమోట్ చేయొద్దని..

గాంధీనగర్ : హైదరాబాద్ లో కన్సెప్ట్ నిర్వహించారు పంజాబ్ సింగర్ దిల్జిజ్ దోశాంజ్. ఆ అనుభవాన్ని మర్చిపోలేకపోతున్నానని అన్నారు. మద్యం, డ్రగ్స్ ప్రోత్సహించేలా పాటలు పాడొద్దని తెలంగాణ ప్రభుత్వం లీగల్ నోటీసులు ఇస్తే సెటైర్ లు వేస్తున్నాడు. హైదరాబాద్ నోటీసులపై అహ్మదాబాద్ లో స్పందించాడు.

లిక్కర్ పై అహ్మదాబాద్ షోలో పాటలు పాడనన్నారు. ఎందుకంటే గుజరాత్ డ్రై స్టేట్ కదా అన్నాడు. దేశంలోని అన్ని రాష్ట్రాలు డ్రై స్టేట్ లుగా ప్రకటించాలని అంటున్నాడు అప్పుడు లిక్కర్ పై ఒక్క పాట కూడా పాడనంటున్నాడు. ఈనెల 15న హైదరాబాద్లో షో సందర్భంగా దిల్జిజ్ కు ప్రభుత్వం నోటీసులు అందించింది. లిక్కర్, డ్రగ్స్ పై ఎలాంటి పాటలు వాటిని ప్రమోట్ చేసేలా పాడొద్దంటూ నోటీసులు అందజేశారు. ఒకవేళ పాడితే ప్రభుత్వ చర్యలుంటాయన్నది నోటీసుల సారాంశం. దీంతో అలాంటి పాటలు లేకుండానే కన్సెప్ట్ ను ముగించాడు పంజాబీ సింగర్. ఈ వివాదంపై ఆయన అహ్మదాబాద్ లో స్పందించారు.

## నోటీసులు ఇవ్వడంలో తప్పులేదు



### కేంద్రప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ఇచ్చాం

### దిల్జిజ్ షోలో లిక్కర్, డ్రగ్స్ పై పాటలు వద్దన్నాం

### సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ : దిల్జిత్ కు నోటీసులు ఇవ్వడం పై డిప్యూటీ సీఎం విక్రమార్క స్పందించారు. మేం నోటీసులు ఇవ్వడంలో ఎలాంటి తప్పులేదన్నారు. కేంద్రప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే దిల్జిజ్ కన్సెప్ట్ కు ముందు నోటీసులు ఇచ్చామన్నారు. 13 ఏళ్ల కన్నా తక్కువ వయసున్న పిల్లలు.. డ్రగ్స్ , మద్యానికి అలవాటుపడేలా ప్రోత్సహించమంటారా? అని ప్రశ్నించారు. సమాజం బాగుపడటానికే కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా

## మూసీ ప్రక్షాళన

### అభివృద్ధికి అడ్డుపడుతున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

### మంత్రి కోమటిరెడ్డి

యాదాద్రి: మేనిఫెస్టోలో చెప్పకపోయినా మూసీ ప్రక్షాళన చేపడుతున్నాం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. యాదాద్రిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీని శుద్ధి చేద్దామంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అడ్డుపడుతున్నాయన్నారు. మూసీ పరివాహక జిల్లాలు బాగుపడొద్దా..?. అని ప్రతి పక్షాలను ప్రశ్నించారు. అప్పు చేసైన సరే మూసీ ప్రక్షాళన చేస్తామన్నారు. బీజేపీ నేతలు మూసీ వద్ద నిద్రించి దాన్నే గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. సదుపాయాలు ఏర్పాటు చేసుకొని మూసీ వద్ద నిద్రించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.





## కీరవాణి ఇంట పెళ్లి సందడి

హైదరాబాద్ : ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి చిన్న కుమారుడు శ్రీసింహా త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటిని వివాహం చేసుకోబోతున్నాడు. ఆదివారం రాత్రి ప్రీ వెడ్డింగ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ గోల్కొండ రిసార్ట్స్‌లో జరిగిన ఈ సెలబ్రేషన్స్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. దర్శకుడు, కీరవాణి సోదరుడు ఎస్ఎస్ రాజమౌళి ఫ్యామిలీతోపాటు స్టార్ హీరో మహేశ్ బాబు, సితార, నరేశ్, పవిత్రా లోకేశ్ తదితరులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ ప్రీవెడ్డింగ్ వేడుకలకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

# హైడ్రా కూల్చివేతలు

### అమీన్ పూర్ లో అక్రమ నిర్మాణం నేలమట్టం పోలీసుల మోహరింపు

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లాలో అమీన్‌పూర్ పరిధిలోని నిర్మాణాన్ని హైడ్రా అధికారులు సోమవారం ఉదయం కూల్చివేశారు. వందనపురి కాలనీలో 848 సర్వే నంబర్‌లో ఉన్న నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు సమీపంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కాగా, రహదారిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు.



### బీఆర్ఎస్ సోషల్ మీడియా

## ఇన్‌చార్జ్ దిలీప్ అరెస్ట్



హైదరాబాద్ : బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ దిలీప్ అరెస్ట్ అయ్యారు. రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడని అభియోగం. దీంతోకొణతం దిలీప్‌ను సైబర్ పోలీసులు అరెస్ట్ చేశారు.

### రాజరాజేశ్వర క్షేత్రానికి

## రూ.127.65కోట్లు

కరీంనగర్: వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి పనులకు రూ.127.65 కోట్లు మంజూరు చేసింది తెలంగాణ ప్రభుత్వం. శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు రూ.76 కోట్లు, ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణకు రూ.47.85 కోట్లు, మూలవాగులోని బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.3.8 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.





# రోటిబండ తండాకు జాతీయ ఎస్టీ కమిషన్

### ఫార్మా కంపెనీకి భూసేకరణ సంబంధిత పరిణామాలపై ఆరా

వికారాబాద్: వికారాబాద్ జిల్లా రోటిబండ తండాకు జాతీయ ఎస్టీ కమిషన్ చేరుకుంది. మహిళలతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు సమావేశయ్యారు. ఫార్మా కంపెనీకి భూసేకరణ సంబంధిత పరిణామాలపై ఆరా తీశారు.